# 15

# యోబు: బైబిలులో మహా సహనముగల, సహనములేని మనుష్యుడు

**చదువవలసిన అధ్యాయాలు:** 1-11, 32-42.

**పేరు**

యోబు గ్రంథము అందులోని ప్రధాన పాత్ర యొక్క పేరిట పిలువబడింది. అసలైన హెబ్రీ పేరుకు అర్థం "హింసింపబడిన ఒకడు."

**పూర్వ చరిత్ర**

ఐదు యూదుల పద్య కావ్యాలలో యోబు గ్రంథం మొదటిది. సామెతలు, ప్రసంగితోపాటు దీన్ని "జ్ఞాన సాహిత్యమంటారు."

రచన దృష్టాంతము కాదు. యోబు ఒక చరిత్ర పురుషుడు (యెహెజ్కేలు 14:14; యాకోబు 5:11). "జీవితకాలమంతా దేవుని సేవించడంలో గడిపితే నాకు భయంకరమైన సంగతులు ఎందుకు సంభవించాయి?" అనే ప్రశ్నతో అతడు సమమతమయ్యాడు.

ఈ గ్రంథం ప్రాచీనమైనది, అది ఉనికిలో ఉన్న అతి ప్రాచీన గ్రంథమైయుండవచ్చు. అందు ప్రదర్శింపబడిన భక్తి పితరుల కాలానికి (1:5). యోబు అబ్రాహాము సమకాలికుడై యుండవచ్చు.

కొత్త తర్జుమాలో ఆ గ్రంథాన్ని చూడు. మొదటి రెండు అధ్యాయాలును, చివరి అధ్యాయాల్లో ఎక్కువ గద్యం; గ్రంథంలో మధ్య భాగం (39 కంటె ఎక్కువ అధ్యాయాలు) పద్య భాగం. యోబును అతని "ఎదుర్కొన్నవారి" మధ్య జరిగిన చర్చ ప్రేరణ లేనిది కాదు. మాట్లాడేవారు ఒకరి తరువాత ఒకరు, అందులోని సాహిత్య శాస్త్రము యితరులు ప్రక్కన ఉండడం (32:2నుండి.) అది ఒక బహిరంగపు తర్కంలా కన్పిస్తుంది, వ్రాయబడిన ఉపన్యాసాలతో కూడ (13:26). ఉపన్యాసాలు వ్రాయబడియుంటే, ఎవడో వాటికి పరిచయము, ముగింపు వ్రాసియుండాలి. యూదుల Talmud దీన్ని మోషేకు ఆరోపించింది. మనకు బోధ కలగడానికి దేవుడే దీన్ని భద్రపరచియుండాలి అనేది నిశ్చయం (రోమా 15:4).

పాలుపొందినవారి వాదోపవాదాలను గ్రహించడాన్ని సాహిత్యం కష్టతరం చేస్తుంది.

అయితే ప్రధానమైన ఆలోచనలు తేటగానే ఉన్నాయి: యోబు యొక్క శ్రమలు యోబు పాపమునకు వచ్చిన ఫలితమని యోబు "స్నేహితులు" అంటున్నారు – నీతిమంతులు అలా ఎన్నడూ శిక్షింపబడలేదని యోబు తన పాపాన్ని అంగీకరించకపోతే – తన వేషధారణ అనే పాపాన్ని దానితో చేర్చువాడైయుంటాడని వారంటారు. తన శ్రమ తన వ్యక్తిగతమైన పాపానికి సంబంధించింది కాదని యోబు నిర్బంధపరచుతాడు. తన నిర్దోషత్వాన్ని అతడు వాదించి, తరచుగా నిర్దోషులు బాధ అనుభవించగా, దుష్టులే వర్ధిల్లారని అంటాడు. గ్రంథం యొక్క అంతంలో, యోబు యొక్క ప్రాథమిక స్థితియే సరియైనదని దేవుడు అంటాడు (42:7).

ఎలీహు అనేవాడు భూసంబంధమైన లేక పరలోక సంబంధమైన దేవుని వర్తమానికుడని కొందరు తలంచుతారు. దీనికి అత్యంత బలీయమైన రుజువు, దేవుడు ఎలీహు పేరును ప్రస్తావించలేదు (42:7నుండి.). కథలో, ఎలీహు ప్రసంగం – యోబు అతని ముగ్గురు స్నేహితులనుండి, యోబుకు, దేవునికి మధ్య "వాదంగా" రూపొందుతుంది.

**అవుట్‌లైన్**

I. యోబు శ్రమకు పూర్వ చరిత్ర (1, 2).

II. యోబు శ్రమ యొక్క చర్చ (3:1–42:6).
- A. తన "స్నేహితులతో" యోబు చర్చ (3–31).
  1. యోబు ఫిర్యాదు (3).
  2. మొదటి చక్రం (4–14).
     - ఎ. ఎలీఫజు మొదటి ఉపన్యాసం; యోబు సమాధానం (4–7).
     - బి. బిల్దదు మొదటి ఉపన్యాసం; యోబు సమాధానం (8–10).
     - సి. జోఫరు మొదటి ఉపన్యాసం; యోబు సమాధానం (11–14).
  3. రెండవ చక్రం (15–21).
  4. మూడవ చక్రం (22–31).
- B. ఎలీహు ఉపన్యాసపు మార్పు (32–37).
- C. సుడిగాలిలోనుండి దేవుడు యోబుతో మాట్లాడతాడు (38–41).
  1. దేవుడు ప్రశ్నలు వేస్తాడు (38, 39); యోబు జవాబు చెప్పలేదు (40:1–5).
  2. ఎక్కువ ప్రశ్నలు (40:6–41:34); యోబు మారుమనస్సు పొందుతాడు (42:1–6).

III. యోబు శ్రమనుండి కలిగిన ఫలితం (42:7–17).
- A. యోబు యొక్క న్యాయ నిరూపణ (42:7–9).
- B. యోబు బహుకరింపబడ్డాడు (42:10–17).

**యోబునుండి పాఠాలు**

యోబు తన ఓరిమికి ప్రసిద్ధికెక్కినవాడు (యాకోబు 5:11), అయితే ఈ సందర్భంలో "ఓరిమి" అంటే "సాత్వికపు అంగీకారం" కాదు. తనకు సంభవించినదానిని యోబు సాత్వికత్వంతో అంగీకరించలేదు. ఏమి జరుగుతుందో నిజంగా అతనికి తెలియదు, అతడు నిరాశచెందాడు; మనం మామూలుగా చెప్పాలంటే, యోబు కొంత అసహనం చూపాడు. యోబు ఎలా "ఓర్పు గలవాడు?" "ఓర్పు" అంటే యిక్కడ "సహనము" లేక *వదలిపెట్ట నిరాకరించడం.* "నాకు ఏమి సంభవించినా సరే, నేను దేవుని పక్షంగానే ఉంటా" (1:21; 2:10). మనం కొన్నిసార్లు నిరాశచెందుతాం; ఇక్కడ కదిలింపబడని దేవునికి మన జీవితాలను సమర్పించే గడియ వచ్చింది (యాకోబు 5:10, 11).

యోబు గ్రంథములో శ్రమానుభవం అనే ప్రశ్నకు జవాబు నిన్ను నిరాశపరచవచ్చు. "ఎందుకు?" అనే యోబు యొక్క ప్రశ్నకు దేవుడు ఎన్నడూ జవాబు యివ్వలేదు. దానికి బదులు, యోబు జవాబు చెప్పలేని ప్రకృతి సంబంధమైన ప్రశ్నల వరుసను దేవుడు అడిగాడు. తాను చూచే తాకగలిగేవాటినే యోబు గ్రహించలేనప్పుడు, ఆత్మ యొక్క సంగతులను అతడెలా గ్రహించగలడు? అనే పాయింటు. దేవుని ఉద్దేశాలను మనము గ్రహించలేనందున, సంగతులను దేవుని చేతికి అప్పగించి ఆయనయందు మనం నమ్మికయుంచవలసియుంది. మనం అలా చేసినట్టయితే, యోబుకు ఎలాగో ఆలాగే అవి మనకు మేలు కలుగుటకు సమకూడి జరుగుతాయి (రోమా 8:28). ఇది మన వివేకాన్ని సంతృప్తిపరచలేకపోవచ్చు; కాని క్రైస్తవుని జీవితాన్ని విపత్తు బాధించినప్పుడు, తీరని ఆదరణ కలగడానికి తెచ్చే జవాబు యిది మాత్రమే.

శ్రమానుభవం మీద యోబు గ్రంథమే చివరిది కాదు. శ్రమానుభవం మీద మహా గొప్ప పాఠం క్రొత్త నిబంధనలో కన్పిస్తుంది – మనం రక్షింపబడునట్లు చిట్ట చివరి నీతిమంతుడైన వ్యక్తి శ్రమపడతాడు (హెబ్రీయులకు 2:9, 18; 2 తిమోతి 2:12).

## దేవుని సేవించుటలో నీ వెల ఎంత? (యోబు)

అనేక స్థాయిల్లో యోబు గ్రంథం చదువబడవచ్చు. వింతైన ఆచారాలు గల బహు ప్రాచీన గ్రంథము యోబు. ప్రకృతిని గూర్చి బహు ఆకర్షణీయమైన సంగతులు అందులో ఉన్నాయి. "మంచి మనుష్యులకు చెడ్డ కార్యాలు ఎందుకు సంభవిస్తాయి?" అని మనలను బాధించే సమస్యతో పెనుగులాడే మొదటి గ్రంథం యిదే అయ్యుండవచ్చు. ఓర్పుతో సహించడం బైబిలు భావానికి యిది అత్యుత్తమమైన ఉదాహరణయైయుంది (యాకోబు 5:11).

మన అందరి జీవితాలు తాకే స్థాయిలో ఈ గ్రంథాన్ని చదువుదాం.

I. లోతైన స్థాయి: ఆత్మ సంబంధమైన లోకం యొక్క కొలతలో పని చేయడం.
   A. ఈ గ్రంథం సమస్తాన్ని చెప్పదు, కాని పరలోకంలో ఏమి జరుగుతుందో అది భూమిపై జరిగేవాటిమీద ప్రభావం కనుపరచుతుందని యిది

మనలను చూడనిస్తుంది.

1. భూమిమీద: 1:1–5.
2. పరలోకంలో: 1:6–12 (1 పేతురు 5:8 గమనించు).
3. భూమిమీద: 1:13–22.
4. పరలోకంలో: 2:1–6.
5. భూమిమీద: 2:7–10.

B. ఈ కథ కొన్ని అంతర్ దృష్టులనిస్తుంది:

1. సాతాను, అతని పనులను గూర్చిన కొన్ని సంగతులు.
   - ఎ. సాతాను నిజం.
   - బి. సాతాను నరుని నాశనం చేయ ప్రయత్నిస్తాడు.
   - సి. సాతాను శక్తిమంతుడే, గాని సర్వశక్తిగలవాడు కాడు (యాకోబు 4:7).
2. దైవికమైన పనులలోనికి కొంత అంతరంగ దృష్టి.
   - ఎ. సాతాను చేసేవాటిని దేవుడు చేయనిస్తాడు; యోబుకు సంభవించినవాటి విషయంలో దేవుడు చురుకుగా ఉన్నట్టు చెప్పబడ్డాడు (42:11). ఒకే సమయంలో ఒకే సంఘటనలయందు దేవుడు, సాతానులు పని చేస్తున్నారు. వారు సహకరించడం లేదు; వారి ఉద్దేశాలు వ్యత్యాసమైనవి. సాతాను యోబును నాశనం చేయ ప్రయత్నిస్తున్నాడు. దేవుడు యోబుకు సహాయం చేయ చూస్తున్నాడు. ఇద్దరు పనిచేసిన సంఘటనల్లో, ఒకడు నాశనం చేయాలని, మరొకరు సహాయం చేయాలని: సిలువ, పౌలు యొక్క "ముల్లు," ఉదాహరణకు (2 కొరింథీయులకు 12:7, 9 చూడు).
   - బి. గర్వపు సమస్యతో దేవుడు యోబుకు సహాయము చేయ ప్రయత్నించవచ్చు (33:17; 42:5, 6 గమనించు).

C. బాధ కలిగినప్పుడు, అది నేరుగా దేవుని యొద్దనుండి రాలేదని మనం గ్రహించవలసియుంది. మనలను శ్రేష్ఠమైన జనులనుగా చేయడానికి దేవుడు ఆ సంఘటనను ఉపయోగించుకొంటున్నాడని మనం గ్రహించవలసియుంటుంది!

II. లోతైన స్థాయి: మనం దేవుని ఎందుకు సేవిస్తాము అనే ప్రశ్న.

A. దేవుడు, సాతానుకు మధ్య యిచ్చిపుచ్చుకొనడంలో, ఈ క్రింది చర్చనీయాంశం పైకి వస్తుంది: స్వార్థపరమైన ఆలోచనలు లేకుండ నరుడు దేవుని సేవిస్తాడా?

1. దేవుని సేవించడంలో ప్రతివాడు తన వెల

చెల్లించవలసియుంటుందని అపవాది ఒప్పింపబడ్డాడు (1:10, 11; 2:4). అందరు కాకపోయినా, ఎక్కువమంది దేవుని సేవించడంలో పొందే మేలుకొరకు సేవ చేస్తారు – భౌతిక ధనము, సంతోషకరమైన కుటుంబము, మంచి ఆరోగ్యము, యింకా ఏదైనా – వారు ఆ దీవెనలు పొందక పోయినట్టయితే, వారు దేవుని యొద్దనుండి తొలిగిపోతారు.

2. తమ నమ్మికను యోబు స్నేహితులు అలా ప్రారంభించియుండవచ్చు; అయినా దేవుని సేవించడంలో వారు కోరినవి పొందడానికేయని వారు యింకా నమ్ముతునే యుండవచ్చు. జీవితంలో తాను కోరుకునేవి పొందకపోయినట్టయితే, దేవునితో తనకుండే సంబంధంలో ఏదో తప్పు ఉందని వారు నమ్ముతున్నట్టున్నారు. యోబు అదే తత్వంలో పెంచబడినందున "న్యాయం కాదు! న్యాయం కాదు!" అని కేకవేశాడు.
3. "ఆరోగ్యము, ఆస్తి అనే సువార్తలో" సాతాను యొక్క ప్రభావం యింకను కన్పిస్తునే ఉంది. "దేవుని సేవించు (మాకు డబ్బు పంపు) నీవు కోరినదానినంతటిని దేవుడు యిస్తాడు!"
4. మనం కూడా అదే ఉచ్చులో పడవచ్చు. "దేవుని సేవించు," "నీవు సంతోషంగా ఉంటావు; మంచి కుటుంబాలు, ఆర్థిక అభివృద్ధి కలుగుతుందని" మనం తరచుగా అంటాం.
   ఎ. క్రైస్తవ్యం ఏ జీవితాన్నైనా పెంచుతుంది; కాని మన ఆలోచన యింతవరకే వెళ్లి ఆగితే, సాతాను అనుమానాలు నాటేలా మనం మన మనస్సులను తెరిచియుంచుతాం.
   బి. యోబుమీద పడినట్లు, లోకం మనమీద పడితే, అప్పుడు ఏంటి? మన దృష్టిలో ప్రశస్తమైన ప్రతిదీ తీసివేయబడినప్పుడు, మనమింకా దేవుని సేవిస్తామా?

B. మనం దేవుని సేవించాలి, ఎందుకంటె అది *సరియైనది!* ఈ సంగతి గ్రహించడానికి యోబులో 41 అధ్యాయాలు పట్టింది. అయితే చివరిగా అతడిలా అన్నట్టున్నాడు, "నీవు దేవుడవు నేను నీ యెదుట మ్రొక్కుతాను – అదే కారణం మరేదీ కాదు" (42:2). దేవుడు మన భక్తికి *పాత్రుడు!* అది కష్టమే కాని అదే రైటు!

ముగింపు

దేవుని సేవించుటలో మనం చెల్లించే వెల ఏదైనా ఉందా? ఈ ప్రశ్న మనలను మనమే అడుగుకొనడానికి తగినది.